హామీలు నెరవేర్చే వరకు పోరాటం

- రైతుల సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 12న పాదయాత్ర
- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
- మల్లాపూర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్లాపూర్: చిట్టాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, నవంబర్ 5: కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండలంలోని ముత్యంపేట, చిట్టాపూర్, సాతారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంగళవారం ఆయన ప్రారంభించారు. రేగుంటలోని మల్లన్న స్వామి ఆలయ ఆవరణలో టీటీడీ నిధులు రూ. 10 లక్షలతో చేపడుతున్న భజన మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే తెలంగాణ అన్ని రంగాల్లో పదేండ్ల వెనక్కి పోయిందన్నారు. నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులను కల్పించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కోరుట్ల నుంచి జగిత్యాల వరకు రైతులు, నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు పార్టీలకతీతంగా ప్రజలు తరలిరావాలని పిలుపుచ్చారు. అనంతరం సిరిపూర్ గ్రామానికి చెందిన సహీనబేగంకు మంజూరైన రూ. లక్ష ఎల్వోసీని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంతడ్పుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, నాయకులు దేవ మల్లయ్య, కొమ్ముల జీవన్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, గౌరు నాగేశ్, గణవేని మల్లేశ్‌యాదవ్, కుందేళ్ల నర్సయ్య, రాజేశ్, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఎమ్మెల్యే అభినందన

కోరుట్ల, నవంబర్ 5: పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన తుమ్మ అక్షిత జగిత్యాల మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. అక్షితను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అభినందించారు. అలాగే, పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు ఎమ్మెల్యేను కలిసి, పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్ దుర్గా నోట్ బుక్కులు అందజేశారు. అధ్యాపకులు సమీనా కౌసర్, జానయ్య, తదితరులున్నారు.

రైతులకు రుణాలివ్వాలి

కోరుట్ల రూరల్, నవంబర్ 5: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రుణాలు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల బ్యాంక్ అధికారులకు సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంకుమార్ ఆధ్వర్యంలో 7 మండలాల బ్యాంక్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంట రుణమాఫీ విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను బ్యాంక్ అధికారులకు వివరించారు. కోరుట్ల క్లస్టర్ పరిధిలోని కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి, రాయికల్, మెట్‌పల్లి క్లస్టర్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో అర్హులైన రైతులకు రుణమాఫీ చేయించి, అవసరమున్న రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే, అర్హులకు ముద్ర, విశ్వకర్మ, హౌసింగ్, పంట రుణాలు, సబ్సిడీ రుణాలను అందించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో రామకృష్ణ, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం కాని ధాన్యం కొనుగోళ్లు

- దళారులకు అమ్ముకుంటున్న రైతులు

పెగడపల్లి, నవంబర్ 5: మండలంలోని 26 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి 20 రోజులు గడుస్తున్నా తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేదేమీ లేక రాత్రి వేళల్లో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న దళారులు క్వింటాలుకు రూ.1850 నుంచి రూ.2000 వరకు కొనుగోలు చేస్తూ, రైతులను నిలువునా ముంచుతున్నారు. పెగడపల్లి, ఐతుపల్లి కొనుగోలు కేంద్రాలను సోమవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత తనిఖీ చేసి, వెంటనే ధాన్యం తూకం వేయాలని చెప్పినప్పటికీ కాంటాలు ప్రారంభం కాలేదు. పెగడపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కేవలం 240 క్వింటాళ్ల ధాన్యం తూకం వేయగా, మంగళవారం కొనుగోళ్లు చేపట్టలేదు. రైస్ మిల్లుల కేటాయింపు, ఆర్వోలు రాకపోవడంతో కొనుగోళ్లు ప్రారంభించడం లేదని కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జగిత్యాల, నవంబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడగల దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్మదీక్ష చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేంద్ర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణ రావు, నాయకులు శ్రీనివాస్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గుడిసె పూర్ణచందర్, మహేశ్వర శర్మ, గుర్రాల ప్రేమ్‌కుమార్, అందె శివప్రసాద్, కాసెట్టి రమేశ్, జీవీ రామకృష్ణ, మల్లేశం, శ్రీనివాస్, రఘునందన్, శ్రీలత, భాగ్యలక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న ఉపాధ్యాయులు

వాహనాల తనిఖీలు

మెట్‌పల్లి, నవంబర్ 5: పట్టణంలో మంగళవారం సాయంత్రం ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్‌కుమార్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానల తనిఖీ

మెట్‌పల్లి, నవంబర్ 5: పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానలను మంగళవారం డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్ తనిఖీ చేశారు. దవాఖానల్లో వైద్యుల వివరాలు, దవాఖాన రిజిస్ట్రేషన్, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, బయోవేస్ట్ మేనేజ్‌మెంట్, రికార్డులు, చికిత్స, సేవలకు సంబంధించిన ధరల పట్టిక బోర్డులను పరిశీలించారు. నిబంధనలు పాటించని పలు దవాఖానలకు నోటీసులు అందజేశారు. ఆయన వెంట వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఈవీఎం గోదాంల తనిఖీ

జగిత్యాల, నవంబర్ 5: జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంలను మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మేడిపల్లి, నవంబర్ 5: భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో వల్లంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు గోపిడి మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకుడు చెన్నమనేని నర్సింగరావు, రైతులు పాల్గొన్నారు.

డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుపై హర్షం

మేడిపల్లి, నవంబర్ 5: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ (ప్రత్యేక) కమిషన్ ఏర్పాటుపై మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజాగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిషన్ ద్వారా బీసీలకు సత్వర న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డెడికేటెడ్ (ప్రత్యేక) కమిషన్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట నాయకులు గోపు రాజిరెడ్డి, వీరబత్తిని శేఖర్, పోతు గణేశ్, తదితరులున్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాయికల్, నవంబర్ 5: కుర్మపల్లె గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన, ఆంజనేయ శివ పంచాయతన యంత్ర విగ్రహస్థాపన మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమలత-రాజమల్లు, మాజీ ఎంపీటీసీ బాలె చంద్రశేఖర్, నామని లక్ష్మీనర్సయ్య, చిట్యాల భూమయ్య, అజిత్ రావు, ఉరుమడ్ల వాసు, మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, పురోహితుడు గురులింగ మఠం వినయ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షకు తరలిరావాలి

కొడిమ్యాల, నవంబర్ 5: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, దీక్షకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

నూతన కార్యవర్గం

మల్లాపూర్, నవంబర్ 5: మల్లాపూర్ మండల జేసీబీ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా పల్లె శేఖర్, ఉపాధ్యక్షుడిగా ముద్దం నారాయణ, కోశాధికారిగా నరసింహ, పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి హల్‌చల్

కోరుట్ల, నవంబర్ 5: పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఓ యువకుడు పెట్రోల్ డబ్బాతో హల్‌చల్ చేసిన ఘటన మంగళవారం జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గంగంపేట కాలనీకి చెందిన షారూక్‌ఖాన్‌కు అదే కాలనీకి చెందిన ఓ వివాహితతో సాన్నిహిత్యం ఏర్పడింది. ఇద్దరు కలిసి కొద్దిరోజులు సహజీవనం చేశారు. ఇరువురి మధ్య మనస్పర్థలు రావడంతో సదరు వివాహిత తల్లిగారింటికి వెళ్లి పోయింది. దీంతో షారుక్‌ఖాన్ రెండు రోజుల క్రితం పోలీసులను ఆశ్రయించాడు. ఇరు కుటుంబాలను స్టేషన్‌కు పిలిపించి పోలీసులు సయోధ్య కుదిర్చి వివాహిత సమ్మతితో తల్లిదండ్రులతో పంపించారు. కాగా, మంగళవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన షారూక్‌ఖాన్ సదరు మహిళను తన వద్దకు తిరిగి పంపించాలని హంగామా చేశాడు. పోలీసులు వారించిన పట్టించుకోక స్టేషన్ బయటకు వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన స్థానికులు, పోలీసులు అతన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

కోరుట్ల, నవంబర్ 5: పట్టణానికి చెందిన రక్తదాన సంధానకర్త కటుకం గణేశ్ ఇటీవల జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు మంగళవారం పద్మశాలీ కులోన్నతి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలీ సంఘ నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం, యువత అధ్యక్షుడు ప్రవీణ్, వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
★ I, BANOVATH SANGEETHA alias SANGEETHA BANOTH, W/o. Banovath Rajesh, R/o. 6-42, Potharam, Kathalapur, Mandal Jagitial, Telangana-505 306. Changed My Name to BANOVATH SANGEETHA.
NT-339382

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బుగ్గారం నుంచి హైదరాబాద్‌కు బస్సు నడపాలి

జగిత్యాల/ధర్మపురి, నవంబర్ 5: బుగ్గారం మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు నడపాలని, బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలని కాంగ్రెస్ బుగ్గారం మండలాధ్యక్షుడు వేముల సుభాష్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ సునీత సానుకూలంగా స్పందించి బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపడానికి పర్మిషన్ ఇచ్చారు. రిక్వెస్ట్ స్టాఫ్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, త్వరలో డిపోకు కొత్తగా బస్సులు వస్తాయని, అవి వచ్చాక హైదరాబాద్‌కు బస్సు నడుపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సాగౌడ్, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, నవంబర్ 5: మెట్‌పల్లి పట్టణంలో శివ భక్త మార్కండేయ ఆలయ పునర్నిర్మాణానికి పట్టణానికి చెందిన చెన్న శ్యాం-సులోచన, తడకొక్కుల మల్లేశం-అరుంధతి దంపతులు రూ. 25,116 చొప్పున మంగళవారం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాంకు అందజేశారు. ఇక్కడ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, అన్నం నాగరాజు, కోశాధికారి బేతు భాస్కర్, ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేశ్, సభ్యులు పిన్నంశెట్టి గంగాధర్, చిన్నయ్య, ఆడెపు రమణ, వంగరి ద్విజేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల రద్దీ

ధర్మపురి, నవంబర్ 5: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరిలో స్నానాలాచరించి నదిలో కార్తీక దీపాలను వదిలి భక్తిప్రవత్తులు చాటుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో గల ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

మల్యాల, నవంబర్ 5: కొండగట్టు అంజన్న ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య భక్తుల రద్దీని గమనిస్తూ క్యూలైన్లను క్రమబద్ధీకరించారు. ఇదిలా ఉండగా స్వామి వారికి ఓ భక్తుడు వెండి వస్తువులను బహూకరించారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సారంగాపూర్, నవంబర్ 5: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ దత్తాద్రి సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం గంజాయి, మత్తుపదార్థాల వాడకం, ఈవ్ టీజింగ్, తదితర అంశాలపై ఎస్ఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ కోంద్ర రాంచందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట

జగిత్యాల రూరల్/కొడిమ్యాల, నవంబర్ 5: రైతులు పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సాలియా, ట్రాన్స్‌కో డీఈ రాజిరెడ్డి సూచించారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి, కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట, దమ్మయ్యపేట గ్రామాల్లో మంగళవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. డీఈ టెక్నికల్ గంగారాం, టౌన్ ఏడీ జవహర్ నాయక్, ఏడీఈ మహేందర్, ఏఈ రఘునాథ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, నవంబర్ 5: కొండాపూర్ గ్రామానికి చెందిన జంగిలి లచ్చయ్య, ఆకు రమేశ్, బోయపోతు గంగాధర్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలి

జగిత్యాల, నవంబర్ 5: రైస్ మిల్లర్లు వరి ధాన్యం దిగుమతి చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఆయన జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా మిల్లర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం 10 శాతం బ్యాంక్ గ్యారంటీ రైస్ మిల్లులకు యథావిధిగా వర్తిస్తుందని తెలిపారు. మిల్లు కెపాసిటీ ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎస్‌వో, డీఎంవో పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను సత్కరించిన టీఎన్జీవోలు

జగిత్యాల టౌన్, నవంబర్ 5: జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బీఎస్ లతకు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు అమరేందర్‌రెడ్డి, సాహెబ్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన స్వాగతోత్సవం

జగిత్యాల టౌన్, నవంబర్ 5: జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం, బీబీఏ విద్యార్థులకు మంగళవారం స్థానిక వాసవి గార్డెన్స్‌లో స్వాగతోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేశ్, ప్రిన్సిపాళ్లు కొక్కుల రాజేందర్, వెంకటరమేశ్, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మల్లేశం, అధ్యాపకులు రాకేశ్, ఎండీ అఫ్సర్, చంద్రశేఖర్, అక్బర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, నవంబర్ 5: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మక్కలకు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1800, గరిష్ఠ ధర రూ. 2499 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. ఎంటీయూ 1010 రకం రూ. 1725 – 1910, బీపీటీ రూ. 2230–2271, హెచ్‌ఎంటీ రూ. 1800–1800, జేఎస్ఆర్ రూ. 2411–2711 చొప్పున ధర పలికినట్లు వివరించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

కొడిమ్యాల, నవంబర్ 5: మండలంలోని రామకిష్టాపూర్, కొండాపూర్, కొడిమ్యాల, నాచుపల్లి గ్రామాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

గొల్లపల్లి, నవంబర్ 5: మండలంలోని చెందోలి గ్రామానికి చెందిన నారవేణి తిరుపతి (38) చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి స్నేహితులతో కలిసి గత నెల 30న గ్రామంలోని చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పట్టే క్రమంలో ఓ చేప బలంగా తిరుపతి ఛాతిలో తాకడంతో తీవ్ర నొప్పి వచ్చింది. కుటుంబసభ్యులు జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. తిరుపతి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

గొల్లపల్లి, నవంబర్ 5: లొత్తునూర్ గ్రామానికి చెందిన లక్కం భాగ్యవ్వ (60) సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడింది. కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. భాగ్యవ్వ కుటుంబసభ్యుడు లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి, నవంబర్ 5: పట్టణానికి చెందిన రాజేశ్ అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల ఎల్వోసీ మంజూరైంది. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం రాజేశ్‌కు ఎల్వోసీ అందజేశారు. ఎల్వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు రాజేశ్ కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఇబ్రహీంపట్నం, నవంబర్ 5: అక్రమంగా తరలిస్తున్న 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వర్షకొండ శివారులో వాహనాలను తనిఖీ చేస్తుండగా మోర్తాడ్‌కు చెందిన ఇమ్రాన్ హైమద్ మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, వాహనంలో నిజామాబాద్ జిల్లాకు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, నవంబర్ 5: పోరుమల్ల గ్రామానికి చెందిన బోడ మల్లయ్య, బోడ గంగమణి, పొట్టవత్తిని పల్లవి, నారెల్లి సుప్రియకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. లక్షా 26 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, మంగళవారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వినోద్‌యాదవ్, శ్రీధర్, భూమారెడ్డి పాల్గొన్నారు.

చేప పిల్లల..

కథలాపూర్, నవంబర్ 5: మండలంలోని మత్స్యకారులకు వందశాతం రాయితీపై 1.97 లక్షల చేప పిల్లలు మంగళవారం మండలాధికారులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, ఏఈవోలు శేఖర్, హరీశ్, మత్స్యకార కమిటీ కార్యదర్శి కల్లెడ గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

మల్యాల, నవంబర్ 5: యాసంగి సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ విత్తనాలు, ఎరువుల డీలర్లకు సూచించారు. మల్యాల రైతువేదికలో మంగళవారం ఆయన విత్తనాల, ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఏఈవో కారుణ్యకుమార్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు

జగిత్యాల రూరల్, నవంబర్ 5: హైదరాబాద్‌లోని కేఎల్ గ్రూప్ ప్రైవేట్ కంపెనీలో వివిధ విభాగాల్లో 300 పోస్టుల భర్తీకి జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈనెల 7న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులని, ఎంపికైన వారు హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ. 17 వేల నుంచి రూ. 25 వేల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్స్ ఇస్తారని పేర్కొన్నారు.

ఆలయ భూముల డిజిటల్ సర్వే

జగిత్యాల రూరల్, నవంబర్ 5: పట్టణంలోని వాణీనగర్‌లో గల శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ధర్మశాల భూములకు హద్దులు గుర్తించడానికి లోకాయుక్త హైదరాబాద్, సర్వే సెటిల్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు డిజిటల్ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట రెడ్డి, ఉమ్మడి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, వరంగల్ జోన్ తహసీల్దార్ సునీత, సర్వేయర్ అనిల్, ఆలయ ఈవో వామన్, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల పరిశీలకులు రాజమౌళి, రవికిషన్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై దృష్టిసారించాలి

సారంగాపూర్, నవంబర్ 5: గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టిసారించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి సూచించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో మంగళవారం ఆమె బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు ఆడెపు నర్సయ్య, ప్రధాన కార్యదర్శులు మహేశ్ యాదవ్, లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప రమేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఓటు నమోదు

సారంగాపూర్, నవంబర్ 5: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు బుధవారంతో గడువు ముగుస్తుందని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎండీ జమీర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ఫారాలను తహసీల్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

జీఎన్ సాయిబాబా సంస్మరణ సభ

మేడిపల్లి, నవంబర్ 5: కొండాపూర్ గ్రామంలో మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కుల ప్రదాత జీఎన్ సాయిబాబా సంస్మరణ సభను ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జేఏసీ సభ్యుడు పొన్నం రాజమల్లయ్య, నాయకులు మునుగూరి హన్మంతు, రఘు, గంగరాజం, రాజయ్య, గంగాధర్, ప్రేమ్, నారాయణ, లింగన్న, భోజన్న, మామిడి రాజు, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

కథలాపూర్, నవంబర్ 5: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో వేముల కనకవ్వకు చెందిన పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1.20 లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు బాధితురాలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

కథలాపూర్, నవంబర్ 5: వన నర్సరీల్లో మొక్కల సంరక్షణపై కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీవో రాజశేఖర్ పేర్కొన్నారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలన్నారు. మొక్కల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో రాజేందర్, టీఏలు శ్రీధర్, అంబాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

కథలాపూర్, నవంబర్ 5: మండల కేంద్రంలోని గుడాటి కాపు సంఘ భవనంలో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఎల్లాల ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ దవాఖాన వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు అందజేస్తారన్నారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల, నవంబర్ 5: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జాబితాపూర్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థి వర్షిత్ ఎంపికయ్యాడు. వర్షిత్‌ను కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్దన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, పీఈటీలు ప్రశాంత్, వెంకటేశ్ అభినందించారు.

కొడిమ్యాల, నవంబర్ 5: మండలంలోని నమిలకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు శివ, జెస్సి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు, మండల ఇన్‌చార్జి విద్యాధికారి ఐత శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 5: పెద్దాపూర్ గ్రామంలో పోలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం నాలుగో రోజు కొనసాగింది. వలంటీర్లు గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్లాగౌడ్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ ప్రజ్ఞ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలు

పెగడపల్లి/మల్యాల, నవంబర్ 5: పెగడపల్లి మండలం రాములపల్లి, మల్యాల మండలం గుడిపేటలో మంగళవారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు హేమలత, లక్ష్మారెడ్డి, మనోహర్, రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, కారోబార్ నీలం మల్లయ్య, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కిట్ బ్యాగుల అందజేత

మెట్‌పల్లి, నవంబర్ 5: పట్టణంలోని ఎస్ఎస్ఎస్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్లకు ఉచితంగా ఎలక్ట్రికల్ కిట్ బ్యాగులను బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు ఎండీ జావీద్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, విజయ్, రమేశ్, శ్రీనివాస్, మహేందర్, అమీర్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

జితేందర్ రెడ్డి సినిమా ప్రివ్యూ షోకు స్పందన

జగిత్యాల, నవంబర్ 5: జగిత్యాలకు చెందిన ముదుగంటి జితేందర్ రెడ్డి జీవితం ఆధారంగా తెరకెక్కించిన జితేందర్ రెడ్డి సినిమా ప్రివ్యూ షో మంగళవారం పట్టణంలోని బాలాజీ థియేటర్‌లో ప్రదర్శించారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది.

మండలాధ్యక్షుడిగా నర్సింహులు

కథలాపూర్, నవంబర్ 5: ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా సిరికొండ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూషణరావుపేట శివారులోని మర్రవ్వ ఆలయం వద్ద మంగళవారం మండలంలోని ఆర్ఎంపీలు, పీఎంపీలు సమావేశమై ఎన్నికలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా పోసానిపేట గ్రామానికి చెందిన బత్తుల అశోక్, కోశాధికారిగా భూషణరావుపేటకు చెందిన ఎనగందుల మణికంఠ ఎన్నికయ్యారు.